# ఐటిడిఏ ఆధ్వర్యంలో ఘనం తెలంగాణ రాష్ట్ర


# అవతరణ దినోత్సవం



పిఓ బి. రాహుల్

2

**భద్రాచలం జూన్ 2 నవభూమి ప్రతినిధి:** సోమవారం నాడు ఐటిడిఏ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఐటిడిఏ పి ఓ బి. రాహుల్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, అమరవీరుల స్థూపం కు నివాళులు అర్పించి, తెలంగాణ తల్లి విగ్రహంకు పూజలు జరిపి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి, ఐటీడీఏ యూనిట్ అధికారులకు, సిబ్బందికి మరియు జాతీయ పతాక ఆవిష్కరణకు వచ్చిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని ప్రాచీన సంస్కృతి, సంప్ర దాయాలతో జీవిస్తున్న గిరిజనులు, అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆశయంతో విద్యా, వైద్యం ,ఇంజనీరింగ్ వ్యవసాయం ,మౌలిక వసతులు సాగునీరు, త్రాగునీరు, స్వయం ఉపాధి తదితర రంగాలలో సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేసే ప్రక్రియలో తనకు అవకాశం కల్పించినందుకు సంతోషిస్తున్నానని ఆయన తెలుపుతూ, మరి ఒకసారి అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. అనంతరం ఐటీడీఏ ద్వారా ఆదివాసి గిరిజన గ్రామాలలోని ప్రజలకు మరియు ఆశ్రమ పాఠశాల గురుకులాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతుల గురించి వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలు గురుకుల పాఠశాలలో కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పునాది నుండి విద్యాభ్యాసం మెరుగుపడటానికి నిపుణులైన ఉపాధ్యాయులతో ఉద్దీపకం వరకు బుక్స్ తయారుచేసి విద్యార్థులకు సులభరీతిలో అర్థమయ్యేలా చెప్పడం కొరకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి ప్రతి ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యార్థికి ఉద్దీపకం అందించడం జరిగిందని అన్నారు. వేదిక మ్యాథ్స్ ద్వారా ఆంగ్లభాష నైపుణ్యం పెంపుదలకు గణితం మరియు ఆంగ్ల భాష పై నైపుణ్యాలు మెరుగుపరచడం కొరకు ఐటీడీఏ ద్వారా వేదిక్ మ్యాథ్స్ కార్యక్రమంలో రూపొందించి విద్యార్థుల సృజనాత్మక శక్తి మరియు ఆంగ్ల భాష పై ఆసక్తి పెంపొందించడం జరిగిందని అన్నారు. ఐటీడీఏ స్థాయిలో ప్రతిభ ప్రోత్సాహ పరీక్షలు ఆశ్రమ పాఠశాలలలోని 335 మంది మెరిట్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి వారి యొక్క ప్రతిభను వెలికితీయడం జరిగిందని అన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రత్యేక అధికారులను నియమించే నిరంతర పర్యవేక్షణ జరిపి వారికి అన్ని రకాల మెటీరియల్ సకాలంలో అందించి 2657 మంది పదవ తరగతి పిల్లలు పరీక్షలు రాయగా 2480 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 93.5% ఉత్తీర్ణత సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లా నందు 26 గిరిజన విద్యా సంస్థలు 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ద్వారా 3,5,8 తరగతిలో అడ్మిషన్ల కొరకు నోటిఫికేషన్లు ఇచ్చి దరఖాస్తు చేసుకున్న వారికి అర్హతను బట్టి లక్కీ డిప్ ద్వారా 167 మంది గిరిజన విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. క్రీడా పాఠశాలల ద్వారా వివిధ క్రీడలలో తర్ఫీదు ఇచ్చి గిరిజన విద్యార్థినీ విద్యార్థులను నిష్ణాతులను చేసి ఊట్నూర్ నందు జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడా పోటీలలో భద్రాచలం జోన్ ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించడం జరిగిందని అన్నారు. గిరిజన బీఈడీ కళాశాలలో వంద మంది విద్యార్థులకు ఎంట్రెన్స్ లేకుండా మెరిట్ ఆధారంగా నేరుగా ప్రవేశం కల్పించి 2022-24 విద్యా సంవత్సరంలో 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అలాగే డి ఈ డి కళాశాలలో 50 మంది విద్యార్థులకు ఎంట్రన్స్ టెస్ట్ లేకుండా ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా ప్రవేశం కల్పించి 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు. గురుకులాలు మరియు ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలలో అర్హులైన గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు మెరిట్ ఆధారంగా నేరుగా ప్రవేశాలు కల్పించి వారికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని, ఇంటర్మీడియట్ డిగ్రీ చదివిన విద్యార్థిని విద్యార్థులకు నీట్ ఐఐటి ఎంసెట్ శిక్షణ అందించి సీట్లు సాధించేలా అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. ఆశ్రమ పాఠశాలలు గురుకులం పాఠశాలలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత విద్య పై అవగాహన పెంచేందుకు వివిధ శాఖల అధికారుల చేత తర్ఫీదు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం ప్రతి పాఠశాలలో రెగ్యులర్ సబ్జెక్టులతో పాటు రెండు పీరియడ్లు కెరిర్ గైడెన్స్ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా గిరిజన నిరుద్యోగ యువత మరియు అర్హులైన గిరిజనులకు (వ్యవసాయేతర పథకాలకు 21-55 సంవత్సరాలు మరియు వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు 21-60 సంవత్సరాలు) ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీనికిగాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు (11311) యూనిట్లకు గాను సబ్సిడీ విలువ రూ .123.36 లక్షలను లక్ష్యాలను నిర్దేశించగా, 21877 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఖమ్మం జిల్లాకు (5751) యూనిట్ల గాను సబ్సిడీ విలువ రూ. 6273 లక్షలను లక్ష్యాలను నిర్దేశించగా, 14,002 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుదారుల అర్హతల మేరకు లబ్ధిదారులను ఎంపిక చేసి, విడతల వారీగా యూనిట్లు మంజూరు మరియు గ్రౌండ్ చేయడం జరుగుతుందని అన్నారు. జూన్ నెలలో రూ. 50 వేల నుండి లక్ష రూపాయల వరకు, జులై నెలలో లక్ష నుండి రెండు లక్షల వరకు, ఆగస్టు సెప్టెంబర్ మాసాలలో 2 లక్షల నుండి నాలుగు లక్షల వరకు

నవభూమి

జిల్లా అనుబంధం

3 జూన్,2025 మంగళవారం పేజీలు:10

www.epaper.navabhoomi.in


## రేవంత్ రెడ్డి నాయకత్వంలో

# తెలంగాణ రైజింగ్

10

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- 2047 విజన్‌తో ప్రజా ప్రభుత్వం ముందుకు
- ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**కొత్తగూడెం జూన్ 2 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను సోమవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐ డి ఓ సి కార్యాలయం హాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందరాన్ని స్వీకరించారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముందుగా అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మంత్రి జిల్లా ప్రజలను ఉద్దేశించి, జిల్లాలో మరియు రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై తన సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం రవాణా శాఖ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పశుసంవర్ధక శాఖ, అగ్నిమాపక శాఖ మరియు వైద్యశాఖ లు చేపడుతున్న పలు కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన శకటాలు ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం, విత్తు కొద్దీ పంట అనే నినాదంతో రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి మొదలుపెట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు వివిధ రకాల విత్తనాలను అందజేశారు. సమరయోధుల ను మంత్రి సన్మానించారు. వివిధ శాఖల వారు చేపడుతున్న కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ను కలెక్టర్ మరియు ఎస్పీ పరిశీలించారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను వైభవంగా జరుపుకుంటున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు మంత్రి తుమ్మల శు భాభినందనలు తెలిపారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళు లు అర్పిస్తున్నానన్నారు. ఎందరెందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈ రోజు అన్ని రంగాల్లో దశదిశలా వెలుగులు విరజిమ్ముతుందనీ వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారని పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్-2047 కీలకాంశాలు తెలంగాణ రైజింగ్-2047 విజన్ లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయి. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జిపాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుంది. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాలతో పాటు, సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ చేపట్టారు. శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్ళను ప్రభుత్వం ప్రారంభించింది. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించాం. ఇందులో 150 బస్సులు ఇప్పటికే అందజేయటం జరిగింది. రైతులకు రుణవిముక్తి దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగింది. 20,617 కోట్ల రూపాయల రుణమాఫీ చేశాం.

## ఐటిడిఏ ఆధ్వర్యంలో ఘనం

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

**(1వపేజీ తరువాయి)**లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని అన్నారు. ఆర్థిక అభివృద్ధి పథకము ట్రైకార్ ద్వారా గ్రామీణ రవాణా పథకమునకు గాను (05) టాటా గూడ్స్ వాహనములు మంజూరి కొరకు అర్హత కలిగిన గిరిజన లబ్ధిదారులను గుర్తించి యూనిట్ విలువ రూ. 39.70 లక్షలతో స్థిరీకరణ చేయడం జరిగిందని అన్నారు.యం యస్ యం ఈ యూనిట్లకు రూ. లక్షల సబ్సిడీ విడుదల చేసి నిర్మాణరంగం, పాడి పరిశ్రమ మరియు ఆహార ఉత్పత్తి మొదలైన రంగాలలో యూనిట్లు స్థాపించడం జరిగింది. మూతపడిన (3) యూనిట్లను గుర్తించి అట్టి జె ఎల్ జి గ్రూపులతో సమావేశం నిర్వహించి ఒక్కొక్క గ్రూపుకు అడ్వాన్స్ రూ.5.00 లక్షల విడుదల చేయడం జరిగింది, ఇప్పుడు ఉత్పత్తి ప్రారంభించి మార్కెట్లో అమ్మడం జరుగుతుందని అన్నారు. రామాలయం రోడ్ లో (3) దుకాణాలను మరియు (2) దుకాణాలను గిరిజన మ్యూజియం మరియు రామాలయం ఆవరణలో ఏర్పాటు చేసి సందర్శకులు మరియు యాత్రికులకు ఉత్పత్తులను విక్రయించడానికి ఎం ఎస్ ఎం ఈ స్టాల్లను ప్రారంభించడం జరిగిందని, అన్ని ఎం ఎస్ ఎం ఏ ఆహార ఉత్పత్తులు శిల్పారామం మరియు హైదరాబాదులోని వివిధ ప్రదర్శనశాలలో విక్రయించడానికి ప్రోత్సాహకారంగా మద్దతు ఇస్తున్నామని అన్నారు. ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర వైద్య సేవల కొరకు దారిద్ర రేఖకు దిగువన ఉన్న గిరిజన కుటుంబాలకు, బాధితులకు తక్షణ సాయం చేయడానికి ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందని, ఈ పథకంలో భాగముగా 2024-25 సంవత్సరమునకు గాను (26) లబ్ధిదారులకు తక్షణ సహాయం కొరకు 6.20 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కొండరెడ్ల అభివృద్ధి విభాగము ద్వారా దమ్మపేట మండలం పూసుకుంట (కొండరెడ్ల (పి వి టి జి) గ్రామములో పామాయిల్ రైతులను ప్రోత్సహించడం కొరకు (12) బోరు బావులు వేసి 11 కెవి ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అందించడానికి రూ.2,28,833 మరియు (12) సబ్మెర్సిబుల్ మోటార్లను సరఫరా చేయుటకు రూ.10,80,480 ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ గవర్నర్ దత్తత గ్రామాలైన పుసుకుంటా మరియు గోగుల పుడి గ్రామాలలో 2024-25 సంవత్సరానికి రూ.48,17,000 రూపాయలు విడుదల చేయడం జరిగిందని, దీని ద్వారా (11) వివిధ రకముల పనులు అనగా, కొండరెడ్ల ఆర్థికంగా ఎదగడానికి వెదురు హస్తకళల శిక్షణ, అగరబత్తీ మరియు సాంబ్రాణి కడ్డీలు తయారీ శిక్షణ, తేనెటీగల పెంపకం మొదలగు మెరుగైన శిక్షణ అందించడం జరిగిందని మరియు గుబ్బల మంగమ్మ గుడి వద్ద ఐటీడీఏ ద్వారా ఏర్పాటు చేసిన షాపింగ్ కాంప్లెక్స్ కొరకు జనరేటర్ ఏర్పాటు, వెదురు వస్తువుల తయారీ కొరకు ఆధునిక యంత్రాలు, (2) టెంట్ హౌస్ యూనిట్లు, (2) పవర్ ట్రిల్లర్లు అందించడం జరిగిందని అన్నారు. విద్యుత్ విభాగము ద్వారా గ్రామీణ విద్యుత్కరణలో భాగంగా దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామపంచాయతీ లో గల ఎర్ర గుంపు గ్రామంలో 11 కెవి విద్యుత్ లైన్ మార్చుటకు రూ.1,04,810 నిధులు మంజూరు చేయడం జరిగిందని పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. అశ్వరావుపేట మండలం మోదుల గూడెం గ్రామంలో గృహ అవసరాల కొరకు విద్యుత్తు లైను పొడిగించుటకు రూ.3,26,295 నిధులు మంజూరు అయినవి పనులు జరుగుతున్న వని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల పోడు భూములలో 100% సబ్సిడీతో వ్యవసాయాన్ని ప్రోత్సహించుట కొరకు ఇందిరా గిరిజన సౌర వికాసం స్కీం ప్రవేశపెట్టడం జరిగినదని దానిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో (2,10,000) గిరిజన రైతులకు, 06 లక్షల ఎకరాలకు, 12,600 కోట్లతో, బోరు, సోలార్ మోటారు (సోలార్ ప్యానల్స్) తో సహా 100% సబ్సిడీతో జిల్లా అధికారులను నియోజక వర్గ స్థాయి అధికారులను, ఐటీడీఏ అధికారులను మరియు మండల స్థాయి అధికారులను నియమించడం జరుగుతున్నదని, ఒక్కొక్క యూనిట్కు గరిష్టంగా రూ.6.00 లక్షలు ఇవ్వడం జరుగుతుందని, ఇందులో భాగముగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 2025-26 సంవత్సరానికి గాను 2921 రైతులు 8046 ఎకరాలు, 2026-27 సంవత్సరానికి 14856 రైతులు, 46988 ఎకరాలు, 2027-28 సంవత్సరానికి 14856 రైతులు, 46988 ఎకరాలు, 2028-29 సంవత్సరానికి 14856 రైతులు, 46988 ఎకరాలు, 2029-30 సంవత్సరానికి 14856 రైతులు, 46988 ఎకరాల వారిగా కేటాయించిన యూనిట్లకు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలలో గిరిజనుల కొరకు మొత్తం (5024) ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, అశ్వరావుపేట నియోజకవర్గంలో కొండ రెడ్లకు 274 ఇండ్లు, ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి గిరిజనులకు 1000 ఇండ్లు, భద్రాచలం నియోజకవర్గం లో1000, పినపాక నియోజకవర్గం లో 1000, ఇల్లందు నియోజకవర్గంలో 1000, వైరా నియోజకవర్గంలో 750 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కొండ రెడ్డి గ్రామాలలో సంబంధిత పంచాయతీ సెక్రటరీల ద్వారా సర్వే చేయడం జరిగిందని మరియు ట్రైబల్ హౌసింగ్ మానిటరింగ్ యూనిట్ను ఐటిడిఏ భద్రాచలం కార్యాలయంలో నెలకొల్పడం జరిగిందని, దీని ద్వారా పనుల నాణ్యత మరియు పురోగతిని పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగము ద్వారా గ్రామపంచాయతీ భవనాలు 199 మంజూరు కాగా 3980 లక్షలతో పనులు ప్రారంభించి 53 భవనాలు పూర్తికాగా 95 పనులు పురోగతిలో ఉన్నవని, 51 పనులు ప్రారంభ దశలో ఉన్నాయని,07 గిరిజన భవనములు మంజూరు కాగా 760 లక్షలతో పనులు ప్రారంభించి ఐదు భవనాలు పూర్తి చేయడం జరిగిందని రెండు భవనాలు పురోగతిలో ఉన్నాయని అన్నారు.



గురుకుల పాఠశాల భవనములు(12) మంజూరు కాగా 5520 లక్షలతో పనులు చేపట్టి ఆరు భవనాలు పూర్తి చేయడం జరిగిందని, ఐదు భవనాలు పురోగతిలో ఉన్నాయని, ఒక భవనం ప్రారంభ దశలో ఉన్నదని అన్నారు. బీటీ రోడ్ల నిర్మాణం పనులు కూడా చాలా వరకు పూర్తయ్యాయని కొన్ని గ్రామాలలో పురోగతిలో ఉన్నాయని అన్నారు. 2023-24 సంవత్సరానికి గాను ఏఏపిసి పథకం కింద (218) ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలకు మరమ్మత్తుల కొరకు రూ.495.70 లక్షలతో పనులు చేపట్టి ప్రారంభించడం జరిగిందని 218 పనులు పూర్తి చేయడమైనదని అన్నారు. అదనపు వైద్య మరియు ఆరోగ్య శాఖ భద్రాచలం ద్వారా 30 మండలాలలో 30 పీహెచ్సీలు, 392 ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు 193, 5 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 8 సిహెచ్ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, రెండు ఏహెచ్ఎస్ ప్రాంతీయ ఆసుపత్రులు, ఒకటి జిజిఎస్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి, మెడికల్ కాలేజీ, ప్రభుత్వ వైద్యశాలల ద్వారా ఆరోగ్య సేవలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు.ముఖ్యంగా తల్లి ఆరోగ్యం మరియు పోషక ఆహార కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీల నమోదు, 19820 సాధారణ ప్రసవాలు నిర్వహించడం జరిగిందని, తెలంగాణ డయాగ్నస్టిక్ టీ హబ్ ద్వారా భద్రాచలం పరిధిలో 2,32,978 మందికి రక్త సేకరణ చేసి 57 రకాల ఉచిత రక్త పరీక్ష సేవలను నిర్వహించడం జరిగిందని అన్నారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 2144 మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి చికిత్స అందించడంతో పూర్తిగా వ్యాధి నుండి కోలుకున్నారని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన రాష్ట్రంలో రెండో స్థానం సాధించిందని అన్నారు. కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 51 మందికి వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స అందించడం జరిగిందని అన్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లోని ప్రజలు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించుటకు 10 బైక్ అంబులెన్స్ ద్విచక్ర అత్యవసర వాహనాలను సమకూర్చడం జరిగిందని, ఐటీడీఏ భద్రాచలం పరిధిలో ఏడు మండలాలకు 7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 108 వాహనాలు సమకూర్చడం జరిగింది. సత్యనారాయణపురం, ఉలవనూరు, పెనుగడప, జానంపేట, సింగరేణి, వినాయకపురం పిహెచ్సి లకు 108 అత్యవసర వాహనాల సదుపాయం కల్పించడం జరిగిందని అన్నారు. మత్స్య శాఖ విభాగం ద్వారా భద్రాచలం ఐటీడీఏ పరిధిలో ఏజెన్సీ ప్రాంతాల్లో మొత్తం (1071) చెరువులు ఉన్నాయని, వీటిలో (110) సొసైటీలో ప్రస్తుతం (515) చెరువులను చేపలు పట్టడానికి ఉపయోగిస్తున్నారని, ఈ(110) సొసైటీలలో (3622) గిరిజన మత్స్యకారులు పూర్తిస్థాయి వేటకు పాల్పడి, చేపలు పట్టడం ద్వారా జీవనోపాధి పొందుతున్నారని, అదేవిధంగా ప్రస్తుతం మత్స్యకారులు భీమా పథకం అమలులో ఉన్నదని, ఎవరైనా మత్స్యకారుడికి మరణం సంభవిస్తే దీని కింద చట్టబద్ధమైన వారసులకు రూ.5.00 లక్షలు ఇవ్వబడుతుందని, శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ.2.50 లక్షలు మరియు ఆసుపత్రిలో చేరితే 25.000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అటవీ హక్కుల గుర్తింపు చట్టం-2006 - ద్వారా రైతు భరోసా స్కీం ద్వారా అనగా యాసంగి 2024-25 మాసానికి ఎకరానికి రూ 6,000 చొప్పున (65390) లబ్ధిదారులకు రూ 127 కోట్లు వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ చేయడం కోసం తగు చర్య తీసుకోవడం జరిగినదని, అటవీ హక్కుల గుర్తింపు చట్టం రూల్ (16) కింద బోర్ వెల్ వేసుకొని డబ్బు ఇప్పటి వరకు (11631) గిరిజనులకు పర్మిషన్ ఐ టి డి ఏ ద్వారా ఇవ్వడం జరిగిందని, అటవీ హక్కుల గుర్తింపు చట్టం సెక్షన్





3 (2) క్రింద విద్యుత్ లైన్లు వేసుకోనుటకు ఇప్పటివరకు (47) గిరిజనులకు పర్మిషన్ ఐటీడీఏ ద్వారా ఇవ్వడం జరిగిందని, ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం ప్రకారం పోడు పట్టా కొరకు (1100) పెండింగ్లో ఉన్న క్లైములు అటవీ శాఖకు ధ్రువీకరణ కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందని అన్నారు. భవిత సెల్ నైపుణ్య అభివృద్ధి విభాగం ద్వారా ఐటిడిఏ భద్రాచలం గిరిజన యువత శిక్షణా కేంద్రంలో కస్టమర్ రిలేషన్, షిప్ మేనేజ్మెంట్ కోర్సులో 35 మంది యువతకు ఉచిత శిక్షణను అందించి 34 మందికి ప్రైవేట్ కంపెనీలలో ఉపాధి కల్పించడం జరిగిందని, ఐటీసీ ద్వారా భద్రాచలంలో బ్యూటీషియన్ కోర్సులో 87 మంది బూర్గంపాడు లో ,అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ 169 మంది యువతకు ఉచిత శిక్షణ అందించి 194 మందికి ప్రైవేట్ కంపెనీలలో ఉపాధి కల్పించడం జరిగిందని అన్నారు. స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా 654 మంది యువతకి నాక్ మరియు ఆర్ సి టి ఖమ్మం ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని, నాక్ ద్వారా మిషన్ కోర్సు నందు 37 మందికి మరియు ఆర్ సి టి ద్వారా క్యూట్ ప్రోడక్ట్ మేకింగ్ లో 20 మందికి, అకౌంటింగ్లో 27 మందికి, డైరీ ఫార్మింగ్ లో 23 మందికి, లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లో 16 మందికి, సెల్ఫోన్ రిపేర్ మరియు సర్వీస్ లో 8 మంది యువతకి వైటిసి శిక్షణ కేంద్రం భద్రాచలం నందు ఆర్సెటీ ఖమ్మం ద్వారా ఉమెన్ టైలరింగ్ లో 33 మంది మరియు కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం వారిచే హనీ బీ కీపింగ్ 21 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, భద్రాచలం యువత శిక్షణ కేంద్రంలో మూడు జాబ్ మేళాలు నిర్వహించి 34 మంది యువతకు హైదరాబాద్ ప్రైవేట్ కంపెనీలలో 10000 నుండి 15వేల రూపాయల వేతనంతో నేరుగా ఉపాధి కల్పించడం జరిగిందని అన్నారు. అసిస్టెంట్ తో ఐటిడిఏ గ్రాంట్ ద్వారా ఐఐటి, ఐఐఐటి నలుగురు విద్యార్థులకు 2,18,000 రూపాయల విలువ గల నాలుగు లాప్టాప్ లు, నీట్ చదువుతున్న ఐదుగురు విద్యార్థులకు రెండు లక్షల రూపాయలు, సెంట్రల్ యూనివర్సిటీలలో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ కోర్సు మరియు పిజి కోర్స్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు లక్ష రూపాయలు, ఐదు సంవత్సరాల లా కోర్స్ చదువుతున్న విద్యార్థికి 30,000 రూపాయలు, ఎంబీఏ చదువుతున్న విద్యార్థికి 30 వేల రూపాయలు, మెడిసిన్ చదువుతున్న ఏడుగురు విద్యార్థులకు 3,50,000 రూపాయలు, యూరప్ మరియు సౌత్ ఆఫ్రికా దేశాలలో అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొందుటకు గాను ప్రయాణ ఖర్చులకు మోడం వంశీకు లక్ష రూపాయలు, ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల మణుగూరులో చదువుతున్న 60 గిరిజన బాలుర విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయుటకు గాను రెండు లక్షల 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 12వ వార్షికోత్సవంలో పాల్గొని ప్రసంగించే అవకాశం కలిగినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఎస్ ఓ భాస్కరన్, హెచ్ ఎన్ టి సి ఉదయ్ కుమార్ ,డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏవో సున్నం రాంబాబు, డిటి ఎల్ టి ఆర్ మనిధర్, ఏ సి ఎం ఓ రమేష్, ఏటిడిఓ అశోక్ కుమార్, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, మేనేజర్ ఆదినారాయణ, ఐటీడీఏ కార్యాలయం విభాగంలోని అధికారులు, సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడాలి

### టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి




**ఖమ్మం-నవభూమి:** ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడాలని టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవం వేడుకలను జర్నలిస్టులు సోమవారం ఘనంగా నిర్వహించారు. టీయూడబ్ల్యూజే ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు చిర్రా రవి మాట్లాడుతూ... 1969 నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన అమరవీరుల త్యాగం, జర్నలిస్టులు, ప్రజా సంఘాలు, కోట్లాది ప్రజల పోరాట ఫలితంగానే ఈ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశ పెడుతున్నారు. కానీ దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల చిరకాల వాంచ ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించి వారి సంక్షేమానికి పాటుపడాలని కోరారు. తెలంగాణలో అసమానతలు లేని పరిపాలన కోసం జర్నలిస్టులు ప్రశ్నించే గొంతుకగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, పొన్నెబోయిన పానకాలరావు, పులి శ్రీనివాసరావు, నల్లమోతు శ్రీనివాస్, గిరి, వెంకట కృష్ణారావు, రవీందర్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవం

### స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరు

**భద్రాచలం -నవభూమి:** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు జెండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో ఉద్యమకారుల ఫలితం తెలంగాణ రాష్ట్రం అవతరించిందని నేషనల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ కృషితో తెలంగాణ ఆర్భించింద ని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక ప్రగతిఫలాలు ప్రతీ ఇంటికీ చేరి, ప్రతీ కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరిసాయని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆరు గ్యారెంటీ ల సంక్షేమ పథకాలు అమలు కోసం ఆయన కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అభిమానులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





### తెలంగాణ రాష్ట్ర ప్రజల

# ఆరాధ్య దేవత సోనియమ్మ

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ -నవభూమి:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన, అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ ప్రజల ఆరాధ్య దేవత అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ ఆధ్వర్యంలో సోమవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక దమ్మపేట సెంటర్ లోని ఇందిరా గాంధీ విగ్రహానికి కొత్వాల పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడే జాతీయ పతాకావిష్కరణ జరిపారు, కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రకటించడం వలన కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిసి కూడా తెలంగాణను ఇచ్చిన సోనియమ్మ త్యాగశీలి అన్నారు. తెలంగాణ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ ను కాంగ్రెస్ పార్టీని ప్రజలు కన్నతల్లి ల ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు ఎస్ ఏ జలీల్, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ చైర్మన్ మహిపతి రామలింగం, కోఆర్డినేటర్ బద్రి కిషోర్, లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణ, ఎస్టీ సెల్ చైర్మన్ దేవీలాల్, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, కందుకూరు రాము, ఉండేటి శాంతి వర్ధన్, కాపర్తి వెంకటాచారి, చింత నాగరాజు, కనగాల నారాయణరావు, వై వెంకటేశ్వర్లు, ఎస్కే చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, వాసుమల్ల సుందర్రావు, సాంబయ్య, మాలోత్ కోటి నాయక్, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, ఎస్ కే భాష, మస్నా శ్రీనివాస్, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, ఎస్కే షఫీ, గణేష్, ఎండి అబ్దుల్లా, ఆటో యూనియన్ నాయకులు చెన్నూరి రాము, అగ్ని మండల భాస్కరరావు,





మంద మురళి, ఎస్కే జాకీర్ బాషా, ఎస్కే గౌస్ తదితరులు పాల్గొన్నారు.

### జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో

# శ్రీ చైతన్యకు ఆల్ ఇండియా 9వ ర్యాంక్

**ఖమ్మం-నవభూమి:** జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో ఖమ్మం శ్రీచైతన్యకు ఆల్ ఇండియా 9 వ ర్యాంకుతో పాటు 1000లోపు 34 ఆల్ ఇండియా ర్యాంకులతో విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఆలిండియా 10 లోపు 1 ర్యాంకు, 100 లోపు 3 ర్యాంకులు, 500లోపు 16 ర్యాంకులు, 1000లోపు 34 ర్యాంకులు, 2000లోపు 65 ర్యాంకులు, 5000లోపు 111 ర్యాంకులు, 10000లోపు 136 ర్యాంకులు వంటి అత్యుత్తమ ఫలితాల విశ్లేషణతో ఖమ్మం శ్రీ చైతన్య అగ్రస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ మారుతున్న పరీక్షా విదానలకు అనుగుణంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసె తులనాత్మక విద్యాప్రణాళికతో పాటు రాష్ట్రంలోనే బెస్ట్ అనదగ్గ లెక్చరర్స్ విద్యాబోధనను అందిస్తూ, నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉంచుతూ వారి నైపుణ్యతను ఎప్పటికప్పుడు సమిక్షించడం వల్లనే తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులను సూనాయాసంగా సాధించగలిగారని తెలిపారు. విద్యాసంస్థల డైరెక్టస్ శ్రీ విద్య మాట్లాడుతూ మారుతున్న విధానాలకు అనుగుణంగా విద్యా ప్రణాళికను తయారు చేసి దానికి తగిన అత్యుత్తమ స్థాయి బోధన సిబ్బందిని విద్యార్థులకు కల్పించడం వలన తమ విద్యార్థులకు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మకమైన పోటీ పరీక్షలలో



సునాయాసంగా ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులను సాధించగలుగుతున్నారని అన్నారు.ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టస్ మల్లెంపాటి శ్రీవిద్య, అకడమిక్ డైరెక్టస్ బి. సాయిగీతిక, డి.జి.యమ్ సి.హెచ్. చేతన్ మాథుర్, ఎగ్జిక్యూటివ్ డీన్ ఎన్.ఆర్.యస్.డి వర్మ, డీన్ జె.కృష్ణ, ఎ.జి.యం.లు సి. హెచ్. బ్రహ్మం, జి. ప్రకాష్, జి. గోపాలక్రిష్ణ, ప్రిన్సిపాల్స్ అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

## నేడు మండలంలో భూభారతి సర్వే ను ప్రారంభించనున్న మంత్రులు

**ఎర్రుపాలెం,-నవభూమి:** మండలంలో భూభారతి సర్వే కార్య క్రమాన్ని నేడు మంగళవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వ రరావు జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్‌తో కలిసి ప్రారంభించనున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు.

మండల పరిధి లోని మొలుగుమాడు గ్రామంలో మంగళ వారండిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి భూ భారతి సర్వే కార్యక్రమాన్ని ఉదయం 10 గంటలకు ప్రారంభించ నున్నట్లు సుధాకర్ రెడ్డి తెలిపారు.కావున ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, వివిధ అనుబంధ సంఘ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ లు,డైరెక్టర్ లు,యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్ నాయకులు, రైతులు అధిక సంఖ్యలోపాల్గొనిమంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని సుధాకర్ రెడ్డి కోరారు.



## రాష్ట్రం అభివృద్ధి ఆశయాల లక్ష్యం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి







**ఇల్లెందు జూన్ 2 -నవభూమి:** స్థానిక ఇల్లందు కోర్టు ఆవరణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ నివాళులు అర్పించినారు. అనంతరం జరిగిన సమావేశంలో జడ్జి ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు జరుపుకోవడం గర్వంగా ఉందని, అదేవిధంగా ఎంతో పోరాటం చేసి తెచ్చుకున్న ఈ తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదుల పాత్ర కూడా ఉంది అన్నారు. నీరు, నిధులు, నియామకాలు అందరికీ సక్రమంగా అందాలని, విద్యార్థులకు జాబ్ నోటిఫికేషన్లు మరియు విద్య, వైద్య సదుపాయాలు కార్పొరేట్ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు మెరుగైన సదుపాయాలు అందించాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం మున్ముందు అన్ని రంగాల్లో ఇంకా అభివృద్ధి సాధించాలని, బంగారు తెలంగాణ నిర్మించుకోవడమే లక్ష్యంగా అందరూ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా వారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అధ్యక్షుడు కె. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తీక్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ టీ. ఇందిరా, సీనియర్, జూనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**ఏనుకూరు-నవభూమి:** మండలంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శేషగిరిరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జి వి ఎస్ నారాయణ,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రఫీ, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరణలు నిర్వహించారు. వీటితో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరణ చేశారు. అన్ని గ్రామ పంచాయతీల్లో సెక్రటరీలు జెండా ఆవిష్కరణ నిర్వహించి ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కిరణ్, ఆర్ఐ శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ మేడ ధర్మారావు ఆయా కార్యాలలో సిబ్బంది పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో

# తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

◆ జాతీయ జెండాను ఆవిష్కరించిన నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం-నవభూమి:** భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ముందు నుండి బిజెపి చిన్న రాష్ట్రాలకే మొగ్గు చూపుతుందని, అందులో భాగంగానే పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ప్రజల వాణిని వినిపించి రాష్ట్ర ఆవిర్భావానికి పునాది వేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర ఆవిర్భావానికి ఆజ్యం పోసింది బిజెపినేనని, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ప్రజలను మభ్యపెడుతూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12ఏళ్లు పూర్తయినప్పటికీ ప్రజలకు అందాల్సిన ఫలాలను దక్కకుండా చేస్తూ గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్‌లు తీవ్రంగా మోసగిస్తున్నాయని విమర్శించారు. కేంద్రం నుండి వచ్చే అభివృద్ధి ఫలాలకు స్థానిక ప్రభుత్వాలు తమ ముద్ర వేసుకుంటూ పబ్బం గడుపుతున్నాయని, అంతకు మించి చేసే అభివృద్ధి ఏమీలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశగా కాంగ్రెస్ పాలకులు ముందుకు సాగాలని, లేనిపక్షంలో బిజెపి రాష్ట్ర రథసారధి కిషన్‌రెడ్డి నేతృత్వంలో ఉద్యమాలకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు గెంట్యాల విద్యాసాగర్, సన్నే ఉదయ్ ప్రతాప్, గోంగూర వెంకటేశ్వరరావు, మందడపు సుబ్బారావు, జ్వాలా నర్సింహారావు, అల్లిక అంజయ్య యాదవ్, రుద్ర ప్రదీప్, శ్యాంరాథోడ్, మందడపు సరస్వతి తదితరులు పాల్గొన్నారు.లిసుధాకర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలకు బిజెపి జాతీయ నాయకులు, కర్నాటక, తమిళనాడు కో%-%ఇన్‌చార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావుకు ఫోన్ చేసి కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులకు తన అమూల్య సందేశాన్ని వినిపించారు.

## పేరాయిగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుక

**అశ్వారావుపేట టౌన్ జూన్ 2 -నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం పేరాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు చిప్పనపల్లి బజారయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు పూర్తి చేసుకొని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు బజారయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎంతో ఓర్పుతో ఎదురుచూసిన సమయం సందర్భం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటికీ 11 ఏళ్లు పూర్తవుతుంది అని ఆయన అన్నారు.మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కెసిఆర్ తన భుజాలపై వేసుకొని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి కెసిఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అరే నినాదంతో ముందుకు వెళ్లి రాష్ట్ర ప్రజల కలను సహకారం చేశారు అని తెలియజేశారు. అలాగే జుజ్జువరపు శ్రీరామమూర్తి మాట్లాడుతూ గత సమాఖ్య పాలనలో అడుగడుగున అవమానాల జరిగేవి అని అభివృద్ధిలో కూడా మన తెలంగాణ ప్రాంతం వెనుకబడి ఉండేది అని ఎప్పుడైతే రాష్ట్రం ఏర్పడిందో నీళ్లు, నిధులు నియామకాలు అనే నినాదంతో రాష్ట్రం అన్ని రంగాలలో గడచిన పదేళ్లలో జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఫణీంద్ర, సీనియర్ నాయకులు మందపాటి మోహన్ రెడ్డి, సొసైటీ మెంబర్ కలపాల బాబురావు, మాజీ మహిళా వార్డు మెంబర్లు గంధం సుజాత, రహిమూన్, చిప్పనపల్లి శ్రీను, కార్యకర్తలు ఏలేటి పార్వతి, బక్కమ్మ, నాగమణి, గంధం ఆనంద్, హరికృష్ణ, మహేష్, నార్లపాటి చిన వెంకటేశ్వరరావు, గంధం వెంకయ్య, నార్లపాటి రాంబాబు, బొడ్డపాటి దిలీప్, నార్లపాటి వెంకటేశ్వరరావు, నార్లపాటి వెంకట్రావు, నార్లపాటి ప్రదీప్, నార్లపాటి ప్రేమ్ కుమార్, ఏలేటి నాని బాబు, నార్లపాటి వెంకన్న బాబు, అమీర్, షాహిద్, తేప్పలి ప్రసాద్, అప్పలయ్య, చరణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం



**భద్రాచలం జూన్ 2 -నవభూమి:** టిఎన్జీవోస్ ప్రెసిడెంట్, సెక్రెటరీ డెక్క నరసింహారావు గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక టీఎన్జీవోస్ భవన్ నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల సుదీర్ఘ పోరాటం అనంతరం తెలంగాణ సిద్ధించిందని, అట్టి తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చవలసిన బాధ్యత ప్రతి ఒక్క తెలంగాణ పౌరుడు పై ఉన్నదని తెలుపుతూ తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిఎన్జీవోస్ కార్యవర్గ సభ్యులు మరియు జిల్లా వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కార్యదర్శి వీరబాబు, పసుమర్తి అపర్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క తెలంగాణ పౌరుడు గుర్తెరిగి తెలంగాణ భవిష్యత్తుకు పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిన నరసింహారావు, బాలకృష్ణ, గాంధీ, లింగమూర్తి, వెంకటరమణ, వెంకట నరసయ్య, శ్రీనివాస్, ప్రమోద్, అంజి బాబు, వెంకటేష్, రూప, రాజ్యలక్ష్మి, హరీష్, రాజు, ప్రవీణ్, అన్వర్, మేఘవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# జయరాజుకు రాష్ట్ర ప్రభుత్వ బహుమతి

### పలువురి అభినందనలు

**కొత్తగూడెం జూన్ 2 -నవభూమి:** తెలంగాణ ప్రజా పోరాటానికి స్ఫూర్తిని అందించిన కవి, రచయిత, గాయకుడు, ప్రకృతి తత్వవేత్త, ప్రముఖ అంబేద్కరిస్ట్, కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం వ్యవస్థాపకులు జయరాజును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సత్కరించి, కోటి రూపాయల నగదును అందించింది.తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు నగదు బహుమతిని సోమవారం హైదరాబాదు పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా సత్కరించి నగదును అందించారు అందించారు.జయరాజు భద్రాద్రి జిల్లాకు సింగరేణి కార్మిక ఉద్యమ నిర్మాతగా చిపరిచితులు. ఈ బహుమతిని అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని జయరాజుకు జాతీయ బాలోత్సవ కన్వీనర్ డా. వాసిరెడ్డి రమేష్ బాబు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య, సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్, సింగరేణి రిటైర్డ్ జిఎం. శనగ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం మున్సిపల్ గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్య, మెడికేర్ అధినేత డాక్టర్ వి ఉపేందర్ రావు, డాక్టర్ కనకరాజు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. బి. కృష్ణయ్య, ప్రధానమంత్రి మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, రామవరం పరిరక్షణ సమితి అధ్యక్షులు ముస్తఫా, డాక్టర్ స్వామి, ప్రముఖ గాయకులు మేదర వెంకట ముత్యం, సింగరేణి డీజీఎం చంద్రమౌళి, ప్రముఖ పత్రిక బ్యూరో చీఫ్ తుమ్మలపల్లి ప్రసాద్, ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు కేహెచ్ ప్రసాద్, కోఆర్డినేటర్ సుగుణారావు తదితరులు అభినందనలు తెలియజేశారు.



# మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పిద్దాం

- టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు పిలుపు
- నాణ్యమైన విద్యను పొందుదాం
- నమోదు కొరకు ప్రచార జాతా




**ఇల్లెందు జూన్ 2 -నవభూమి:** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతా ఇల్లందు కేంద్రంలో కొత్త బస్టాండ్ సెంటర్, గోవింద్ సెంటర్, సుభాష్ నగర్, జగదాంబ సెంటర్, పాత బస్టాండ్, కొమరారం తదితర ప్రాంతాల్లో కరపత్రాలను పంపిణీ చేసి ఈ సందర్భంగా తల్లిదండ్రులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. ఈ ప్రచార జాతాలో రాష్ట్ర కార్యదర్శి బి



రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వి వరలక్ష్మి, జిల్లా కార్యదర్శి ఇ.హథీరాం, పి. జయరాజు, ఇల్లందు మండల అధ్యక్షులు ఏ. రాంబాబు, ప్రధాన కార్యదర్శి కే వెంకటేశ్వర్లు, కార్యదర్శి జె శ్రీను, కె శేషగిరి, సీనియర్ సభ్యులు రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం

**ఖమ్మం -నవభూమి:** దేశ రాజకీయాలు సంక్లిష్ట స్థితిలో ఉన్నాయని మతం, ఆర్థిక వ్యవహారాలు ఈ దేశ రాజకీయాల్లో ప్రధానభూమిక పోషిస్తున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. మోడీ విధానాలు ప్రజలను మోసం చేస్తున్నాయని మాటలకు, చేతలకు పొంతన లేకుండా పోయిందని ఆయన అన్నారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని ఖానాపురం హవేలీ ఏరియా మహాసభ సోమవారం స్థానిక సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. మహాసభకు ముందు సిపిఐ పతాకాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. నానబాల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ ప్రజలను వంచించే యత్నంలో మోడీ సర్కార్ రకరకాల ప్రయత్నం చేస్తుందని ఉగ్రవాదుల దాడి తదనంతర పరిణామాలను సైతం స్వార్థ రాజకీయాలకు వాడుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా మోడీ ట్రంప్ నియంత్రణలో పని చేస్తుందని ఆయన తెలిపారు. ఉగ్రవాదులు దాడి చేసి శత్రుదేశం కవ్వించిన రాజీపడ్డారు కానీ దేశ పౌరులుగా ఉంటూ ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న వారితో మాత్రం శాంతి చర్చలు లేవంటూ ఊచకోతకు పాల్పడి -నరహంతక ప్రభుత్వంగా రూపుదిద్దుకుందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను గాలికి వదిలి ప్రజలను పూర్తిగా విస్మరించి కార్పొరేట్ సేవలో మోడీ ప్రభుత్వం తరిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేయడంతో పాటు




కొన్నింటిలో వైఫల్యం చెందిందని హేమంతరావు ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని ఆయన తెలిపారు. ప్రజలను సమీకరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాట మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. సమరశీల పోరాటాలకు ప్రజలను సిద్ధం చేస్తూ ముందుకు సాగాలని అందుకు మహాసభలు వేదిక కావాలన్నారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా, సహాయ కార్యదర్శి పగడాల మల్లేష్, హవేలీ కార్యదర్శి ఏనుగు గాంధీ, నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, వరదా నర్సింహారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, ఏపూరి లతాదేవి, తాటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**ఎర్రుపాలెం,-నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేసి ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం జూన్ రెండవ తారీకు ను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రకటించడంతో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల స్పెషల్ అధికారి స్వర్ణ విజయచంద్ర జాతీయ జెండాను ఆవిష్కరించారు.పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఎం రమేష్ బాబు సిబ్బందితో కలిసిజాతీయజెండాను ఆవిష్కరించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మన్నె ఉషాశారద స్వర్గీయ జయశంకర్, తెలంగాణతల్లి చిత్రపటాలకుపూలమాల లు వేసి జాతీయజెండాను ఆవిష్కరించా రు.వ్యవసాయశాఖ కార్యాలయము నందు వ్యవసాయ అధికారి సాయిశివ,స్త్రీ శక్తి భవనము నందు ఎపిఎం హరినారా యణ,ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘాలనందుసొసైటీఅధ్యక్షులు,గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ స్పెషల్ అధికారులు,ప్రభుత్వ పాఠశాలల నందు ప్రధానోపాధ్యాయులు, కాంగ్రెస్పార్టీ కార్యాలయం నందు మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకరరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంనందు పార్టీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి మువ్వన్నెల జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి సురేందర్,ఆర్ఐ రవి కుమార్,నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, చావా రామకృష్ణ,శీలం కవిత,పంబి సాంబశివ రావు,మూల్పూరి శ్రీనివాస రావు,కడియం శ్రీనివాస రావు,తల్లపరెడ్డి నాగిరెడ్డి, షేక్ ఇస్మాయిల్,మల్లెల లక్ష్మణ రావు,ఎస్కే ఇస్మాయిల్,అనుమోలు వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



# త్రివేణి పాఠశాలలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పతాకావిష్కరణ చేసిన పాఠశాల ప్రిన్సిపల్ జి నేతాజీ



**పాల్వంచ జూన్ 2 -నవభూమి:** పట్టణ పరిధి లోని దమ్మపేట సెంటర్లో గల త్రివేణి పాఠశాలలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు అంబరాన్నంటాయి. పాఠశాల ప్రిన్సిపాల్ జి నేతాజీ అధ్యక్షత వహించగా పాఠశాలలోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం గురించి ఎన్నో విషయాలను చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జి నేతాజీ పతాకావిష్కరణ గావించగా పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం మిఠాయిలు పంచి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, తెలంగాణ రాష్ట్రం గురించి ప్రత్యేక సందేశము ద్వారా శుభాకాంక్షలు తెలియజేయగా ఈ కార్యక్రమంలో సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల కిడ్స్ ఇంచార్జ్ జి కవిత, పాఠశాల బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

# బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పాల్వంచ జూన్ 2 -నవభూమి:** పట్టణ పరిది లోని తెలంగాణ నగర్ లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్బావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల లో మొదటగా జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి పురుడు పోసింది పాల్వంచ నే నన్నారు. ఆనాడు బాష పేరుతో బలవంతంగా ఆంధ్ర లో తెలంగాణ ప్రాంతాన్ని కలిపిన క్షణం నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి పాల్వంచ లో 1969 లో విద్యుత్ కర్మాగారంలో ఇడ్లి సాంబార్ గో బ్యాక్ అనే నినాదంతో మా ప్రాంత ఉద్యోగాలు మాకు కావాలని ఈ ప్రాంతంలో మొదలైన ఉద్యమం తెలంగాణ ప్రాంతం మొత్తం వ్యాపించిందన్నారు. ఆరు దశాబ్దాల పాటు యావత్ తెలంగాణ ప్రజలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడినారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో యువకులు ప్రాణ త్యాగం చేసినారని అన్నారు. అనేక పోరాటాల తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది అని, కానీ తెలంగాణ ప్రజలు ఏ ఆకాంక్ష కోసం తెలంగాణ రాష్ట్ర ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాదించుకున్నారో, ఆ ఆకాంక్షలు మాత్రం గత ప్రభుత్వం లో కానీ ఇప్పుడున్న ప్రభుత్వంలో కానీ తీరలేదు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వారు కోరుకున్న అన్ని అంశాలు తీరాలంటే తెలంగాణ రాష్ట్రము లో కూడ డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడాల్సిందే నన్నారు. తెలంగాణ ప్రజలు కూడ ఆవిధంగా ఆలోచిస్తున్నారు అని, తెలంగాణ రాష్ట్రము లో రాబోవు కాలం లో కచ్చితంగా బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆ ప్రభుత్వం లో తెలంగాణ ప్రజలు కోరుకున్న సంపూర్ణ అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ ప్రశాంత్, ఖమూరుద్దీన్, కాంద్రతిశకిట్టు, విజయ్, నరేందర్, రుద్రా, సంజయ్, నవీన్, నాగరాజు, నందిగం వెంకటరమణ, రమ, కవిత, ఉమా, సుప్రియ, భవాని, లావణ్య, అనురాధ, నాగలక్ష్మి, మేరీ, పద్మ లు పాల్గొన్నారు.



## నూతన వ్యవసాయ మార్కెట్

# విధానాన్ని రద్దు చేయాలి

- **సోమనాథ్ సిఫారసులను అమలు చేయాలి**
- **పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే రవి**






**సత్తుపల్లి-నవభూమి:** నూతన వ్యవసాయ మార్కెట్ విధానం రద్దు చేయాలని వ్యవసాయ రంగంలో సోమనాథ్ కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయాలని, గిట్టుబాటు ధరలను పార్లమెంట్ లో చట్టం చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతన్న ఉద్యమించాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుకలకుంట రవి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని సత్యం పేట గ్రామంలో కొరసన్న నగర్ లో కందిమల్ల నాగప్రసాద్ అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో రవి మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేసి రైతులకు రెండింతల ఆదాయం తెచ్చి పెడతానని హామీ ఇవ్వటం ద్వారానే నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చారన్నారు. స్విస్ బ్యాంకులో ఉన్న నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు బ్యాంకు అకౌంట్లో వేస్తానని మోసం చేశాడని విమర్శించారు. అంతే కాకుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడానికి మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చి రైతులకు అన్యాయం చేశారన్నారు. ఢిల్లీ కేంద్రంగా 13 నెలలు ఐక్య రైతు ఉద్యమం కొనసాగిందన్నారు. 750 మంది రైతుల ప్రాణాలు త్యాగం చేశారని గుర్తు చేశారు. చివరికి రైతాంగనికి క్షమాపణ చెప్పి 3 నల్ల చట్టాలు ఉపసంహరించారన్నారు. మరో విధంగా నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని నిర్మించి చట్టం చేయడానికి ప్రయత్నిస్తూన్నారన్నారు. అవి మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు భిన్నం కాదన్నారు. రైతులపై అప్పుల భారం పెంచేందుకు ఉపయోగపడతాయన్నారు. వాటిని కూడా తక్షణమే ఉపసహరించు కోవాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. అట్లాగే ఆదివాసీల, గిరిజనేతరులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కబ్జా లో ఉన్న గిరిజన లకు పట్టాలు ఇవ్వాలన్నారు. అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు గంట శ్రీనివాస్ అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి ఓగ్గు నాగిరెడ్డి, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ పార్టీ మండల కార్యదర్శి తాటి రాజు రైతాంగ సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా సున్నం రాజారావు, ఉపాధ్యక్షుడిగా బొజ్జ విశ్వనాథం, కార్యదర్శిగా కొరస వెంకటేష్, సహాయ కార్యదర్శిగా తాటి రాజు, కోశాధికారిగా నడకుదురు భాస్కరరావు తో పాటు మరో పదిమందిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గంపకేశ్వరరావు, గుండు పోలయ్య, జువ్వాజి చిన్నబద్రం, తాటి ముత్యాలు హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరుల ఆశయ

# లక్ష్యసాధన దిశగా అడుగులు వేద్దాం

- **సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**
- **తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సిపిఐ కీలక పాత్ర**

**పాల్వంచ జూన్ 2 -నవభూమి:** తెలంగాణ అమరుల ఆశయ లక్ష్యసాధన దిశగా అడుగులువేద్దామ ని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పిలుపు నిచ్చారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ వద్ద ఆయన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను గుర్తించి స్వరాష్ట్రంకోసం జరిగిన పోరులో అగ్రభాగాన నిలిచింది సిపిఐనేనని, ఉద్యమాన్ని తారాస్థాయికి చేర్చి ప్రజల్లో, కేంద్రంలో కదలిక తెచ్చింది సిపిఐనేనన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలో 10 ఏండ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఉద్యమ ఫలాలు అందలేదని, నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఫలాలు పేదల దరిచేర్చేందుకు కృషి చేయాలని కోరారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గత పాలకులు అప్పుల రాష్ట్రంగా మార్చివేసి, ఏకపక్ష నిర్ణయాలు, ఒంటెద్దు పోకడలతో రూ. 6లక్షల కోట్ల అప్పులను తెలంగాణ రాష్ట్ర పౌరుల మెడకు చుట్టారని విమర్శించారు. అమరవీరుల కలలను సాకారం చేయటం కోసం కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. ప్రతి పేద వాడికి సంక్షేమ పథకాలను అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పారిదర్శకంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, ప్రజాసంఘాల నాయకులు చెన్నయ్య, అన్నారపు వెంకటేశ్వర్లు, శానగరపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరావు, చెరుకూరి శేఖర్, మన్నెం వెంకన్న, నిమ్మల రాంబాబు, సుంకర రంగారావు, జకరయ్య, ఎస్ ఏ రెహమాన్, కరీం, బానోత్ రంజిత్, సాయిలు శీను, ఆవుల సతీష్, చంచలాపురి శ్రీను, కొంగర అప్పారావు, భూక్యా చందులాల్, ఎర్రగడ్డ ప్రభాకర్, ఆదినారాయణ, రామాచారి, బిల్లా రంగయ్య, ఐలయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గార్లలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**గార్ల, -నవభూమి:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గార్ల మండలంలోని అయా ప్రభుత్వ రంగ సంస్థల్లో సోమవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యాలయ ఉన్నతాధికారి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. గార్ల సొసైటీ కార్యాలయం లో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శారద, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ మంగమ్మ, రైతు వేదిక లో వ్యవసాయ శాఖాధికారి కె రామారావు, గార్ల పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రియాజ్ పాష, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో వైద్యుడు హనుమంతరావులతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాల ల్లో అయా శాఖల అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాగా స్థానిక నెహ్రూ సెంటర్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ విద్యా వంతుల వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించి అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యా వంతుల వేదిక నాయకులు విశ్వ, గిన్నారపు మురళి, గంగా వత్ లక్ష్మణ్ నాయక్, వజ్రం నాగేశ్వరావు, భూక్య నాగేశ్వరరావు, శీలంశెట్టి ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గార్ల పెద్ద చెరువుకు హద్దులు ఏర్పాటు చేయాలి



**గార్ల, -నవభూమి:** కబ్జాకు గురైన గార్ల మండలం సీతంపేట సమీపంలోని గార్ల పెద్ద చెరువు శిఖం భూమిని స్వాధీనం చేసుకొని హద్దులు ఏర్పాటు చేయాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు డిమాండ్ చేశారు. స్థానిక మంగపతిరావు భవనంలో సోమవారం జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారికంగా 18 వందల ఎకరాలకు సాగునీరు అందించే గార్ల పెద్ద చెరువు శిఖం భూమిని కొందరు ఆక్రమించుకొని పట్టాలు చేయించుకొని అనుభవిస్తున్నారని, వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షా కాలం సమీపిస్తుండటంతో వర్షం నీరు చెరువు లోకి చేరే అవకాశం ఉన్నందున రెవిన్యూ శాఖాధికారులు సర్వే జరిపి కబ్జా భూమిని స్వాధీనం చేసుకొని హద్దులు ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఈశ్వర లింగం, వెంకటేశ్వర్లు, గోవిందు, ఎల్లయ్య, మౌనిక, ఉపేందర్ రెడ్డి, లోకేశ్వరరావు, బాబు, మౌలానా, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించుకోండి


తమ్మినేని విజయలక్ష్మి

**ఖమ్మం రూరల్,-నవభూమి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న భూభారతిలో ఏమైనా భూముల సమస్యలు ఉంటే రైతు సోదరులు పరిష్కరించుకోవాలని ఆంధ్ర బ్యాంక్ సొసైటీ వైస్ చైర్మన్ తమ్మినేని విజయలక్ష్మి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలో జూన్ 17వ తేదీన రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో భూభారతి సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు గ్రామానికి వస్తున్నారని, ఈ సందర్భంగా గ్రామంలోని రైతు సోదరులు భూములకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ భూముల సమస్యలు ఉంటే భూభారతిలో పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు వస్తున్నారని, పూర్తి వివరాలు వారికి తెలియజేస్తే తమ సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

# పేద ప్రజలకు అండగా సిపిఐ

- ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం ముందుంటాం
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు







**ఏన్కూరు, -నవభూమి:** పేద ప్రజలకు అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ మండల 17వ మహాసభ మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామంలోని మోతు కురి కోటయ్య పంక్షన్ హాల్లో బాణోత్ రాంబాబు, బండ్ల తిరుపతమ్మ అధ్యక్షతన జరిగింది. పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకుడు తెప్పల సత్యం ఆవిష్కరించారు. ఈ మహ సభకి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం శాసన సభ్యులు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల త్యాగాల పునాదులపై నిర్మించబడిందన్నారు. దోపిడీ వర్గ శక్తులపై పోరాటాలు కొనసాగించి పెద ప్రజలకు అండగా ఉంటూ అనేక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలపై రాజీలేని పోరాటాలు కొనసాగించిందన్నారు. .100 సం రాలు చరిత్ర కలిగిన ఏకైక పార్టీ కమ్యూనిస్ట్ పార్టీ ఈ ప్రాంత ఎమ్మెల్యేలగా మహ్మద్ రజబ్ అలీ పెద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన వారసత్వం కొనసాగిస్తూ అనేక అటు పోట్లు వచ్చినా కమ్యూనిస్ట్ పార్టీ లో కొనసాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. కార్యకర్తలకు ఏ సమస్యా వచ్చిన మిమ్మల్ని కమ్యూనిస్ట్ పార్టీ కాపడుకుంటుందన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తల జోలికి ఎవరైనా వస్తే తాట లు తీస్తామన్నారు. దేశంలోని బీజేపీ ప్రభుత్వం మతాన్ని భూచిగా చూపిస్తూ ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ ఘర్షణలను సృష్టిస్తుందాన్నారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు ఇచ్చారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 పథకాలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.రైతులకు రుణ మాఫీ చేస్తామని చెప్పారు కానీ పూర్తి స్థాయిలో మాఫీ చేయలేదన్నారు . రైతు బంధు కూడా పూర్తిగా రైతులకు ఇవ్వలేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఎదురు చూస్తున్నా అసలైన లబ్ధిదారులకు ఇవ్వడం లేదని ,అసలైన పెదలను గుర్తించి ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలకు రాజకీయ రంగులు పూయవద్దన్నారు. పేద ప్రజల కోసం పోరాటాలను ఉద్భృతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ మహ సభలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర బాబు,తాటి వెంకటేశ్వర్లు,రైతు సంఘం జిల్లాఅధ్యక్షుడు దొండపాటి రమేష్, మండల కార్యదర్శి జగర్లమూడి రంజిత్ కుమార్, జిల్లా సమితి సబ్యులు అమరనేని వీరభద్రమ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు మండల కార్యదర్శి గా జాగర్లమూడి రంజిత్ కుమార్,సహాయ కార్యదర్శి బాణోత్ రాంబాబు తో పాటు 25 మందితో కార్యవర్గం పాటు 55 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**అశ్వారావుపేట టౌన్ -నవభూమి:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అశ్వారావుపేటలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరై తెలంగాణ తల్లి, డా.బి ఆర్ అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పూలదండలు వేసి జాతీయ జెండా మరియు బీ ఆర్ ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిమ్మ చీకట్లో ఒంటరిగా బయల్దేరి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తూ 10 సంవత్సరాలు పరిపాలించారని పదేళ్ల పరిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తుందని, ప్రతి ఒకరిని రోడ్డుకు లాగేస్తుందని.అందాల పోటీలకు ఇచ్చిన ప్రాధాన్యత తెలంగాణలో ప్రజలకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వట్లేదని బీ ఆర్ ఎస్ పరిపాలనలో దేశానికే రోల్ మోడల్ గా ఉన్న తెలంగాణ నేడు ఈ చేతకాని కాంగ్రెస్ పాలనలో నవ్వులపాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి ఎప్పటికైనా గులాబీ జెండా మాత్రమే శ్రీరామరక్షని 3 సంవత్సరాలలో తిరిగి మళ్ళీ బీ ఆర్ ఎస్ అధికారంలోకి రావడం ముఖ్యమంత్రిగా కేసీఆర్ ని చూడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ మూర్తి, మాజీ జడ్పిటిసి జూపల్లి రమణరావు, మాజీ వైస్ ఎంపీపీ ఫణీంద్ర, డా భూక్యా ప్రసాద్, మండల బీ ఆర్ ఎస్ పార్టీ కార్యదర్శి వెంకన్న బాబు, మోహన్ రెడ్డి, టౌన్ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, పేరాయి గూడెం పార్టీ ప్రెసిడెంట్ చిప్పనపల్లి బజారయ్య, బిర్రం వెంకటేశ్వరరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్, మాజీ సర్పంచ్ లు నారం శేఖర్, జ్యోత్స్న, కలపాల దుర్గయ్య, శ్రీరామ మూర్తి, తాళం సూరిబాబు, గోవిందు, గూడవర్తి వెంకటేశ్వరరావు, నక్క రాంబాబు, నందికొల్ల వెంకన్న, బుజ్జి బాబు, సోమాని రాజా రమేష్, రఘురాం, కలపాల బాబురావు, అశ్విన్, రాంబాబు, జక్కుల నాగేశ్వరరావు, గడ్డం చిట్టిబాబు, శ్రీను, ఆనంద్, హరి, అమీర్, చరణ్, దిలీప్, రాఘవ, ప్రేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు





## 108 కేజీల బెల్లం, 40 కేజీల పటిక పట్టివేత

### ఆటో స్వాధీనం, ఒక వ్యక్తి అరెస్ట్



**కొత్తగూడెం జూన్ 2 -నవభూమి:** లక్ష్మీదేవిపల్లి మండలం దుబ్బ తండా గ్రామానికి చెందిన అజ్మీర గణేష్ నాటుసారా తయారీకి వాడే ముడి పదార్థాలు బెల్లం, పటికలను రవాణా చేస్తున్నాడన్న ఖచ్చితమైన సమాచారం మేరకు హేమచంద్రపురం వద్ద కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం వాహన తనిఖీలు చేస్తుండగా ఆటోలో తరలిస్తున్న 108 కేజీల బెల్లం, 40కేజీల పటిక, అయిదు లీటర్ల నాటుసారాయి పట్టుబడింది. గత కొంత కాలంగా అజ్మీర గణేష్ నాటుసారా ముడిపదార్థాలు కొనుగోలు చేసి ఆటోలో తీసుకొని అటవీ ప్రాంతంలో బట్టీ పెట్టి నాటుసారా తయారు చేసి చుట్టు ప్రక్కల గ్రామాలలో అమ్మకాలు జరుపుతున్నాడని, అతని మీద కేసు నమోదు చేసి అతని వద్ద నుంచి బెల్లం, పటిక, నాటుసారా, ఆటో స్వాధీనం చేసుకున్నట్లు డిటిఎఫ్ ఎస్ ఐ గౌతమ్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సిబ్బంది రామకృష్ణ గౌడ్, హబీబ్ పాషా, గురవయ్య, సుమంత్, శ్రావణి, పార్థసారథి పాల్గొన్నారు.

## జడ్పీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన కలెక్టర్

**కొత్తగూడెం జూన్ 2 -నవభూమి:** కొత్తగూడెం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జెడ్పీ ప్రత్యేకాధికారి జితేష్ వీ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. జాతీయ గీతాలాపన అనంతరం జిల్లా ప్రజలకు, జెడ్పీ ఉద్యోగులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీ పని తీరు చాలా బాగుందని ప్రశంసించిన కలెక్టర్ ప్రజలకి మరిన్ని సేవలు చేరువ చేసేందుకు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో బి. నాగలక్ష్మి, డిప్యూటీ సీఈవో కే. చంద్రశేఖర్, పీ ఆర్ ఈ ఈ శ్రీనివాస్, సూపరింటెండెంట్లు కే.అరుణ, వీ బీ వీ కే ప్రసాద్, జెడ్పీ సిబ్బంది, పీ ఆర్ ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.





## మొరంపల్లి బంజరలో మాలల మహా జాతర కరపత్ర ఆవిష్కరణ









**బూర్గంపాడు జూన్ 2 -నవభూమి:** మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పూల రవీందర్, పినపాక నియోజకవర్గం ఇన్చార్జి పిల్లి రవి వర్మ, పినపాక నియోజకవర్గం తుమ్మల కిరణ్ ఆదేశాల మేరకు బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర్ గ్రామంలో మాలల మహా జాతర కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో పిల్లి లాలయ్య ఆధ్యర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పిల్లి లాలయ్య మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల కొత్తగూడెం క్లబ్బులో జూన్ 8 ఆదివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగు జిల్లా వ్యాప్త మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి పినపాక నియోజకవర్గంలో అన్ని మండలాల్లో మాల కుటుంబాలన్నీ రాజకీయాలకు అతీతంగా ప్రతి మాల కుటుంబం పాల్గొనాలని ఒక ఆహ్లాదకర వాతావరణంలో సంతోషంగా ఆరోజు అక్కడ జరిగే సాంస్కృతిక కార్యక్రమాలతో, ఆటపాటలతో, పిల్లలు, పెద్దలు అందరూ కలిసి సంతోషంగా గడపాలని, రాజ్యాంగాన్ని రక్షించుకొనుటకు, మాలల హక్కులను కాపాడుకొనుటకు భవిష్యత్తులో ముందుకు ఏ విధంగా పయనిద్దామని, భవిష్యత్తు కార్యాచరణ కూడా అందరూ కలిసి నిర్దేశించుకోవాలని, దాని కొరకు మాలలు అందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఉందని, ఈ జిల్లా వ్యాప్త ఆత్మీయ సమ్మేళనం మనందరికీ ఒక వేదికగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాలల మహా జాతర జరగాలని, ఈరోజు ఆవిష్కరించిన కరపత్రం ప్రతి ఇంటి తలుపు తట్టాలని బూర్గంపాడు మండలం లో ఉన్న మాల కుటుంబాలలో ప్రతి ఒక్కరూ జూన్ 8న జరగబోయే ఆత్మీయ సమ్మేళనంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొరంపల్లి బంజర్ మాల మహానాడు నాయకులు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్పీ కార్యాలయంలో ఘనంగా

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొత్తగూడెం జూన్ 2 -నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం,రాష్ట్ర సాధన కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీ యమన్నారు. తెలంగాణ పోరాటం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నుండే మొదలైందని గుర్తు చేశారు. ప్రశాంత వాతావరణం, శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని, దానికనుగుణంగా అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు, కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. అన్ని రంగాల్లోనూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచే విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ,



ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు ఇతర పోలీస్ అధికారులు, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏఆర్ విభాగ అధికారులు, సిబ్బంది సమక్షంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు..



### 6వ బెటాలియన్‌లో తెలంగాణ రాష్ట్ర

# అవతరణ దినోత్సవ వేడుక

**కొత్తగూడెం జూన్ 2 -నవభూమి:** 6వ బెటాలియన్ చాతకొండ నందు కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండంట్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన పోరాటం లో ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలను గుర్తుచేసుకుని, బెటాలియన్ లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసి అందరికీ మిఠాయిలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమాండెంట్ డి.శ్రీనివాసరావు, హేచ్ అబ్దుల్ రషీద్, ఆర్. ఐ లు, ఆర్. ఎస్. ఐ లు మరియు బెటాలియన్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం కోర్టులో జాతీయ పతాకావిష్కరణ



కొత్తగూడెం జూన్ 2 -నవభూమి: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కొత్తగూడెం కోర్టు ప్రాంగణంలో మువ్వన్నెల పతాకాన్ని ఇన్చార్జి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఎస్ సరిత ఆవిష్కరించింది. పతాకావిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే.కిరణ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి బి రవికుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జే. గోపికృష్ణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి కొత్తగూడెం ఏరియాలో తెలంగాణ రాష్ట అవతరణ దినోత్సవ వేడుకలు



కొత్తగూడెం జూన్ 2-నవభూమి: ఏరియాలో 11వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రుద్రంపూర్ మార్కెట్ సెంటర్ లో గల అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళు లర్పించారు. అలాగే తెలంగాణ తల్లికి ప్రొఫెసర్ జయశంకర్ కు పూల మాలలు వేసి అలంకరించారు. అలాగే అమరవీరుల స్తూపం నుండి ప్రగతి వనం వరకు తెలంగాణ రన్ నిర్వహించారు. అంతకు ముందు గనులపై, డిపార్ట్మెంట్లలో పిఓలు, ఏజెంట్, మైన్,డిపార్ట్మెంట్ అధిపతులు జాతీయ పతాక ఆవిష్కరణ చేసి మరియు జాతీయ గేయాన్ని ఆలపించారు.అదే విధంగా ఉదయం 10.00 గంటలకు ప్రగతివనం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిఎం గారు మాట్లాడుతూ% ముందుగా తెలంగాణ రాష్ట్రం సాధించుకొని పదకొండు (11) సంవత్సరాలు పూర్తి చేసుకొని అభివృద్ధి పదంతో పనేండవ (12) సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో మంది అమరవీరుల త్యాగఫలం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైనది అని అన్నారు. సి%డ%ఎండి ఎన్. బలరాం గారి దిశా నిర్దేశానుసారం మన రాష్ట్రంలోనే మన సంస్థ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు అలాగే ప్రగతివనం నందు ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ను ప్రారంభించారు. ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన జక్కుల గట్టయ్య, సాంప్లింగ్ మజ్దూర్, ఆర్.సి.హెచ్.పి గారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా సేవా ప్రెసిడెంట్ జి మధురవాణి షాలేం రాజు , ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ వట్టికొండ.మల్లికార్జున్, ప్రాతినిధ్య సంఘం ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, సింగరేణి అధికారుల సంఘం కొత్తగూడెం ఏరియా జనరల్ సెక్రెటరీ ఉపేందర్, అధికారులు సిహెచ్ రామకృష్ణ, కే హనా సుమలత, కే సూర్యనారాయణ రాజు, బి.రవీందర్, బి.శివకేశవరావు, ఎన్ యోహాను, టి. సత్యనారాయణ, ఎం. వెంకటేశ్వర్లు, మదన్మోహన్, బి. మాధవ్, కే. శేష శ్రీ, ఎం మురళి, బి.తౌరియా, యూ అభిలాష్, సేవా సెక్రెటరీ వై అనిత, జిఎం కార్యాలయ ఫిట్ సెక్రెటరీలు కే. సౌజన్య, సిహెచ్. సాగర్, ఇతర అధికారులు జిఎం కార్యాలయ సిబ్బంది మరియు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమానికి నాంది పలికిన కొత్తగూడెం

◆ స్వేచ్ఛాయుత తెలంగాణ రావాలి:ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం జూన్ 2 -నవభూమి: ప్రాణ త్యాగాలతో, సబ్బండ వర్గాల పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి సాధించి, నీళ్లు, నిధులు, నియామకాల డిమాండ్ అమలైనప్పుడే తెలంగాణ ప్రజలు ఆశించిన తెలంగాణ సాకారం అవుతుందని, ఆ దిశగా పాలకులు తమ కార్యాచరణను అమలు చేయాలని ఎమ్మెల్యే సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, బస్టాండు సెంటర్లోని అమరవీరుల స్తూపం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి, తెలంగాణ ఉద్యమ అమరులకు నివాళులర్పించారు, సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో కూనంనేని మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి, ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి తొలి, మలి దశ ఉద్యమానికి కొత్తగూడెం ప్రాంతమే నాంది పలికిందని, ఇక్కడ ప్రారంభమైన ఉద్యమం ప్రతిఒక్కరిలో స్ఫూర్తిని నింపి రాష్ట్ర సాధనకు బాటలు వేసిందన్నారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించి స్వరాష్ట్రంకోసం జరిగిన పోరులో అగ్రభాగాన నిలిచింది సిపిఐనేనని, ఉద్యమాన్ని తారాస్థాయికి చేర్చి ప్రజల్లో, కేంద్రంలో కదలిక తెచ్చింది సిపిఐనేనన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలో ఆ ఉద్యమ ఫలాలను ప్రజల దరిచేర్చే విధంగా ఉద్యమాలతో ప్రభుత్వాలపై వత్తిడి చేసే భాధ్యతను సిపిఐ స్వీకరిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో నిర్బంధాలు లేని స్వేచ్ఛాయుత పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, అలాంటి తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనూ స్వేచ్ఛలేని నిర్బంధాలతో కూడిన పదేళ్ల పాలన నుంచి విముక్తి లభించినప్పటికి ఉద్యమ ఫలాలు ప్రజల దరిచేరాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో నిటిపారుదల, విద్యుత్, మౌలిక సదుపాయాల వంటి అంశాల్లో అభివృద్ధి జరుగుతున్నప్పటికి అది మరింత వేగంపుంజుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఆశలకు అనుగుణంగా కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి నిధులు వెచ్చిస్తున్నామన్నారు.

కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, ధనలక్ష్మి, ఎస్ కె ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రభుత్వ లక్ష్యం

◆ గ్రామాలలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

◆ పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు

◆ తిరుమలాయపాలెం పర్యటనలో మంత్రి పొంగులేటి







తిరుమలాయపాలెం -నవభూమి: పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో మంత్రి పొంగులేటి పలు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు.రఘునాథ పాలెం గ్రామంలో బీటీ, సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు, గోల్ తండా, దమ్మాయిగూడెం గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు, గోపాలపురం, చింతపల్లి స్టేజి గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, కొక్కిరేణి గ్రామంలో జెడ్.పి.హెచ్.ఎస్. పాఠశాలలో అదనపు తరగతి గదులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.... ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రాధాన్యతగా భావిస్తూ పాలన సాగిస్తుందని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్, సన్న బియ్యం సరఫరా, రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. అన్ని గ్రామాలలో సిసి రోడ్లు వేస్తున్నామని అన్నారు.తరతరాల నుండి మనకు ఉన్న ఆస్తుల పట్ల గత ప్రభుత్వం ధరణి పేరుతో అభద్రత కల్పించిందని, రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించి భూ భద్రత కల్పించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.గత ప్రభుత్వం మన మీద అప్పుల భారం పెట్టినప్పటికీ ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు



చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. అనంతరం రాజారం గ్రామంలో గుండెపోటుతో మృతిచెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది ఉపేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ చైర్మన్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ బోద మంగీలాల్ శ్యాంసుందర్ రెడ్డి, కొప్పుల రాంరెడ్డి సుమన్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ వెంకటనారాయణ ఉన్నాం రాజశేఖర్ చామకూరి శ్రీనివాస్ రావూరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్

**(1వపేజీ తరువాయి)** రైతుకు పెట్టుబడి సాయం పెంచి, రైతుభరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నాం. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమచేయడం జరుగుతోంది.గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ధాన్యం పండించి తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచార, న్నారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇస్తున్నాం. సన్న ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నాం.భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయటం జరుగుతోంది. నిరుపేదలకు సన్నబియ్యం

పేదల ఆకలి తీర్చటంతోపాటు, వారు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ ఇళ్ళు, సన్నబియ్యం పథకాలను అమలుచేస్తున్నాం.

**ఎస్సీవర్గీకరణతో సామాజిక న్యాయం**

సంక్షేమంతోపాటు సామాజికన్యాయంలో సయితం తెలంగాణ దేశానికి దిశానిర్దేశం చేస్తోందని, దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అన్నారు. పారదర్శకంగా కులగణన నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**యువతకు ఉపాధి, ఉద్యోగాలు**

ఈ రాష్ట్ర యువతే ప్రజా ప్రభుత్వ నిజమైన నిర్మాతలు. వారి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ, యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేసింది. 3 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ప్రయివేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టిస్తున్నాం. రాజీవ్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ చదివే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నాం. తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీ స్టేట్ గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టాం. 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. 58 పాఠశాలల నిర్మాణం చేపట్టాం.

రాష్ట్రంలో 4లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లక్ష్యమని ఇప్పటికే గృహనిర్మాణాల ప్రారంభమయ్యాయన్నారు. గిరిజనుల భూములకు సాగునీరు, విద్యుత్ సదుపాయానికి ఇందిర సౌర గిరి జల వికాసం కార్యక్రమం ప్రారంభించామని, హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయన్నారు.

మెట్రో విస్తరణకు శ్రీకారం చుట్టామని. జీ.హెచ్.ఎం.సి లో కంటోన్మెంట్ విలీనం చేయాలన్న ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చామని, ఫ్యూచర్ సిటీ పేరుతో 30 వేల ఎకరాలలో సరికొత్త నగర నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల నగరాన్ని కోర్ అర్బన్ తెలంగాణ గా, ఔటర్ రింగ్ రోడ్డు- ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతాన్ని అర్బన్ తెలంగాణ గా, రీజినల్ రింగ్ రోడ్డు ఆవల ప్రాంతాన్ని రూరల్ తెలంగాణ గా నిర్ణయించాం. వరంగల్ విమానాశ్రయాన్ని సాధించాం.

విశ్వ వేదికపై తెలంగాణ

తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో విజయం సాధించాం. అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్, దావోస్, జపాన్ దేశాలలో పర్యటించి బారీగా పెట్టుబడులు సాధించాం.

**హైదరాబాద్ వేదికగా పలు గ్లోబల్ ఈవెంట్లు నిర్వహించాం**

ఏ ఐ గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా సదస్సు, ప్రపంచ సుందరి పోటీలను విజయవంతంగా నిర్వహించాం. తెలంగాణ రైసింగ్ 2047 నేపథ్యంలో మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుపుటకు పలు అభివృద్ధి కార్యక్రమాలుకు నాంది పలుకుతున్నాము.

నీటిపారుదల శాఖ: సీతారామ ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువ పనులు పూర్తి అయ్యి 3 పంప్ హౌసులు ప్రారభించండం జరిగింది.

ప్రధాన కాలువ నుండి ఏన్కూర్ లింక్ కెనాల్ ద్వారా నీటి విడుదల జరిగినది. ఉప ప్రధాన కాలువ పనుల టెండర్లు జరుగుతున్నవి.

ఈ ప్రాజెక్ట్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,57,574 ఎకరముల కొత్త ఆయకట్టుకు మరియు చిన్న నీటి తరహా చెరువుల క్రింద గల 42,935 ఎకరముల స్థిరీకరించుటకు ప్రతిపాదించబడినది. సీతమ్మ సాగర్ బహుళార్థక సాధక ప్రాజెక్ట్ కొరకు 3123 ఎకరములు భూ సేకరణ పూర్తి అయినది. మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల ద్వారా (పెద్దవాగు, తాలిపేరు, కిన్నెరసాని) 37,060 ఎకరములకు, 2354 చిన్న తరహా నీటిపారుదల వనరులు కలవు వీటి యొక్క ఆయకట్టు 129058 నీటిపారుదల వసతి కల్పించబడుచున్నది. రహదారులు మరియు భవనముల శాఖ: గత ఆర్థిక సంవత్సరంలో 415 కోట్ల రూపాయలతో 108 రహదారుల పనులు చేపట్టగా అందులో 75 పనులు పూర్తికాగా 33 పనులు పురోగతిలో ఉన్నాయి. జిల్లాలో మారుమూల ఉన్న గ్రామీణ ప్రాంతముల అంతర్గత రహదారులు కలుపుతూ 24 రోడ్లు మరియు 18 బ్రిడ్జిలు నిర్మాణ పనులకు 195 కోట్లు మంజూరు కాగా 15 పనులు పూర్తి కాగా 37 పనులు పురోగతిలో ఉన్నాయి.

భద్రాద్రి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపేందుకు,పటిష్టమైన రవాణా వ్యవస్థ రూపొందించేందుకు గాను కొత్తగూడెం నుండి జగ్గయ్యపేట మరియు భద్రాచలం నుండి కాలేశ్వరం వరకు జాతీయ రహదారులు నిర్మాణ పనులు మంజూరు దశలో ఉన్నాయి.

పాండురంగాపురం నుండి మల్కాన్ గిరి వరకు రైల్వే లైన్ నిర్మాణ పనులు మంజూరు అయినవి దీనిలో భాగంగా మొదటి దశలో పాండురంగాపురం నుండి సారపాక వరకు రైల్వే లైన్ పనులను పూర్తి చేయాలని కోరడం జరిగింది. కొత్తగూడెంలో విమానాశ్రయ నిర్మాణానికి ఆమోదం కొరకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నది. ప్రజలకు నాణ్యమైన మరియు నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా జిల్లాలో 38.5 కోట్ల నిధులతో 33/11 కె.వి 13 విద్యుత్ ఉప కేంద్రాలు మరియు , 3.67 కోట్ల రూపాయలతో కొత్తగా ఐదు 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణ పనులు పూర్తి చేసుకొని వినియోగంలోనికి తీసుకురావడం జరిగింది.

21.5 కోట్ల రూపాయలతో 33 కెవి 20 ఇంటర్ లింక్ లైన్లో పనులు చేపట్టగా అందులో నాలుగు లైన్లో పనులు పూర్తి అయి యోగంలోనికి రావడం జరిగింది మిగిలిన లైన్ల పనులు పురోగతిలో ఉన్నాయి. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి ఆమోదం : జిల్లా ఖ్యాతి ప్రపంచ వ్యాప్తంగా మారుమోగేలా దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు ఆమోదం లభించి నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి.

భూ భారతి చట్టం 2025: రైతులకు మేలు జరిగే విధంగా, ఉన్న ఇబ్బందులు పరిష్కారం చేసేలా భూ భారతి చట్టం అమలులోకి తీసుకురావడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో అవగాహనా కల్పి, ఒక్క మండలంలో పైలట్ నిర్వహించి, రేపటి నుండి 20 జూన్ వరకు అన్ని మండలాల్లో గ్రామం వారీగా రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరగుతుంది. మారుమూల గ్రామాలు, నిరుపేదలు నివసిస్తున్న ఈ జిల్లా లో శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో, మత్తు పదార్థాల మరియు సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలిస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు. జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మరొక్కసారి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ముగిస్తున్నాను. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రగతే మా పథం

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పని చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పారదర్శక పరిపాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. 2047 నాటికి తెలంగాణను నంబర్‌వన్ స్థానంలో నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి జాతీయ జెండాను ఆవిష్కరించి.. సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జపాన్‌లోని కిటాక్యూషు నగర మేయర్ కజుహిసా టకేచీ.. అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలనుద్దేశించి సీఎం మాట్లాడుతూ.. తెలంగాణను అభివృద్ధి పథం వైపు నడిపించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అనుసరిస్తున్న ప్రణాళికలను వివరించారు. "2047 నాటికి తెలంగాణను దేశంలో అగ్రభాగాన నిలపాలని ప్రయత్నిస్తున్నాం. ఆ దిశగానే 'తెలంగాణ రైజింగ్-2047' భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేస్తోంది. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. వాటిని నెరవేర్చే ప్రయత్నాలకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రజల ఆలోచనలే ఆచరణగా ముందుకెళుతున్నాం" అని సీఎం రేవంత్ అన్నారు. సామాజిక తెలంగాణ కోసం బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం వంటి నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు.

**పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుస్తాం..**

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణను, ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడానికి పలు చర్యలు చేపట్టినట్లు సీఎం రేవంత్ చెప్పారు. మూసీ పునరుజ్జీవ పథకం, ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, మెట్రో రైలు విస్తరణ ప్రణాళికలు, విమానాశ్రయాలు, రీజినల్ రింగ్ రోడ్డు వంటి అంశాలను వివరించారు. ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా ఆస్పత్రికి పూర్వ వైభవం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని, ఇందుకోసం 27 ఎకరాల్లో రూ.2,700 కోట్లతో కొత్త భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని చెప్పారు. యువత మన భవిష్యత్తు అని, అందుకే తమ ప్రభుత్వం 16 నెలల్లోనే 60 వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలు అందించిందని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించి అమలు చేస్తున్నామని, సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి రూ.లక్ష చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నామని అన్నారు. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.

**న్యూయార్క్, టోక్యోకు దీటుగా ఫ్యూచర్ సిటీ...**

న్యూయార్క్, టోక్యో నగరాలతో పోటీ పడేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో తెలంగాణ ప్రపంచ పెట్టుబడులకు కేంద్రంగా మారుతుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో, 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నామని అన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉన్నప్పుడే రాష్ట్ర అభివృద్ధి, నిర్దేశిత లక్ష్యాలు సాధ్యమవుతాయని సీఎం అన్నారు. ఆ లక్ష్యంతోనే పోలీసు యంత్రాంగాన్ని పటిష్టపరచడం, మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ఠమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ వేదికగా మారుస్తూ భారత్ సమ్మిట్‌ను నిర్వహించామని, 'తెలంగాణ జరూర్ ఆనా' నినాదంతో మన సంస్కృతి, చారిత్రక వైభవాన్ని ప్రపంచానికి చాటాలన్న లక్ష్యంతో 'మిస్ వరల్డ్' పోటీలు నిర్వహించామని చెప్పారు. ఇక రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకెళుతోందని సీఎం అన్నారు. మహిళల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన కోసం చేపట్టిన పలు పథకాలను వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేయాలని నిర్ణయించామని, వారికి ప్రతి సంవత్సరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ వివరాలతోపాటు పూర్తి వివరాలను ఆ కార్డులో పొందుపరుస్తామని తెలిపారు.

**వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేలు..**

రాష్ట్రానికి వెన్నెముక రైతేనని, వారికి ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఎనిమిది నెలల్లోనే 25,35,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు రుణమాఫీ చేసి.. అన్నదాతల రుణం తీర్చుకున్నామని తెలిపారు. "రూ.15,333 కోట్లతో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.12 వేలకు పెంచాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఏడాదికి రూ.12 వేలు అందిస్తున్నాం. వరి ధాన్యానికి మద్దతు ధరతోపాటు సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి-2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నాం" అని సీఎం వివరించారు. ఇక రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల్లో ప్రక్షాళనకు విప్లవాత్మక చర్యలు తీసుకున్నామన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు విద్యా కమిషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రీ స్కూల్ విధానం తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నామని ప్రకటించారు.

**ఉద్యమకారులకు నగదు పురస్కారాలు..**

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తొమ్మిది మంది ప్రముఖులకు ఒక్కొక్కరికి రూ.కోటి చొప్పున నగదు పురస్కారాన్ని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రోజు ఈ పురస్కారాలను సీఎం ప్రకటించారు. పురస్కారాలు అందుకున్న వారిలో ఎక్కా యాదగిరిరావు, అందెశ్రీ, సుద్దాల అశోక్ తేజ, జయరాజ్, పాశం యాదగిరి ఉన్నారు. దివంగత గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరికి సంబంధించి నగదు పురస్కారాన్ని వారి కుటుంబ సభ్యులు అందుకున్నారు. విదేశీ పర్యటనలో ఉన్న గోరేటి వెంకన్న తరఫున ఆయన కూతురు పురస్కారాన్ని స్వీకరించారు. కాగా, బహుబాషా సాహితీవేత్త నలిమెల భాస్కర్‌కు కాళోజీ పురస్కారాన్ని సీఎం ప్రదానం చేశారు.